మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 15 ఫిబ్రవరి 2024 పేజీలు 8

- అమ్మవారి నిజరూప దర్శనానికి తరలివచ్చిన వేలాదిమంది భక్తులు
- గడప గడప నుండి భక్తులు కలుషాలతో హారెత్తిన ఆలయాలు
- వివిధ వేషాధరణలతో అమ్మవారి విగ్రహం ఊరేగింపు
- జోగులాంబ సేవ సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం
- ఘనంగా స్వామివారికి అమ్మవారికి కల్యాణోత్సవం
- భారీ ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసిన ఎస్సై ఏ నాగరాజు

### జయహో.. జయహో.. జోగులాంబ

# కరుణించు తల్లి



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** జయహో జయహో జోగులాంబ తల్లి మమ్ములను కరుణించు తల్లి నీ యొక్క దీవెనలు మా కుటుంబాలపై ఉండాలని పిల్లాపాపలతో పెద్ద ఎత్తున జోగులాంబ దేవి అమ్మవారి దర్శనానికై వివిధ రాష్ట్రాల నుండి వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి దర్శనానికై తరలివచ్చారు. ప్రతి సంవత్సరం జోగులాంబ దేవి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారి నిజరూపణ దర్శనం పూజలు అంగరంగ వైభవంగా తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ లోని వెలసిన ఏకైక శక్తి పీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ అమ్మవారి బాల బ్రహ్మేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలోని బుధవారం రోజు అమ్మవారి నిజరూప దర్శనం లో భాగంగా ఆలయ పాలకమండలి అధికారులు పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని స్వామివారిని దర్శించుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. అమ్మవారి నిజరూప దర్శనమును చూడటానికి వేలాదిమంది భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అమ్మవారి నిజరూప దర్శనం చూడటానికి భక్తులకు కల్పించారు. ప్రతి సంవత్సరం జోగులాంబ అమ్మవారి నిజరూప దర్శనం లో భాగంగా ఈ సంవత్సరం కూడా ఆలయాలకు వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలవకుండా పాలకమండలి ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. అల్లంపూర్ పుణ్యక్షేత్రంలో వెలసిన ఏకైక శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి పుణ్యక్షేత్రంలోని అల్లంపూర్ పట్టణ కేంద్రంలో ప్రతి గడప గడప నుండి మహిళలు చిన్నారులు కలశాలతో పెద్ద ఎత్తున గ్రామంలోని పండుగ వాతావరణం గా చేసుకొని తుంగభద్ర నది సమీపంలోని ఉన్న గంట శివాలయం దగ్గర నుండి కలుశాలతో వేలాదిమంది భక్తులు జోగులాంబ సేవా సమితి ఆధ్వర్యంలో భారీ ఊరేగింపుగా మహిళలు చిన్నారులు తలపై కలశాలను పెట్టుకుని భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా మహిళా భక్తులు కదం తొక్కుతూ వివిధ వేషధారణలో పాల్గొన్న

మిగతా 2లో

# అడుగంటిన జూరాల





**ధరూర్ మేజర్‌న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కు వర్షాలు లేక ప్రాజెక్టులు వెలవెలబోతున్నాయి. కుంటలు, చెరువులు ఎండిపోవడంతో భూగర్భ జలాలు అంద నంత లోతుగా వెళ్లిపోతున్నాయి. సాగుకు నీరందక అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. ఎండతాపంతో త్రాగు నీటి కష్టాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. గత ఏడాది వర్షాలు కురవకపోవడంతో ప్రాజెక్టులు, రిజర్వాయర్‌లు, చెరువులు, కుంటలలో నీటి మట్టాలు గణనీయంగా పడిపోయాయి. దీంతో సాగు, త్రాగు నీటి కష్టాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఉమ్మడి పాలమూరు జిల్లా వరప్రదాయిని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నుంచి సాగు, తాగు నీరు అందించే వారు. మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల్లో వర్షాలు పడితే ఆలమట్టి, నారాయణపూర్ జలాశయాలు నిండి అక్కడి నుంచి జూరాల ప్రాజెక్టుకు వరద నీరు చేరేది. గత ఏడాది వరద నీటి జాడ లేక పోవడంతో కృష్ణానది బక్కచిక్కి పోయి జలాశయాల్లో నీటి మట్టాలు గణనీయంగా పడిపోయాయి. గత ఏడాది జూరాల ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురవకపోవడంతో జూరాలకి ఇన్‌ఫ్లో లేకపోవడంతో నీటిమట్టం తగ్గిపోయింది. జూరాల పై కోయిల్ సాగర్, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టు లు ఆధారపడి ఉన్నాయి. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులో 9.657 టీఎంసీలకు గాను 2.084 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి.గత సంవత్సరం (2023) జూలైలో ముంచెత్తిన కృష్ణా నది ప్రస్తుతం మూగబోయింది. 2002 నుంచి 2016 వరకు కృష్ణా పరివాహక ప్రాంతంలో కరువు పరిస్థితి నెలకొనడంతో పంటల దిగుబడి తగ్గడంతో పాటుగా రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ప్రసుతం అదే పరిస్థితి పునరావృతం అయ్యింది. ఎండాకాలం సీజన్ ప్రారంభమైనప్పటికి మండుతున్న

2లో

# పల్లి రైతుల ఆగ్రహం



### అచ్చంపేటలో మరోసారి రోడెక్కి మద్దతు ధర కల్పించాలని రైతుల డిమాండ్

**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేటలో మరోసారి రోడెక్కి ఆగ్రహం వ్యక్తం చేసిన పల్లి రైతులు బుధవారం మధ్యాహ్నం అచ్చంపేట వ్యవసాయ మార్కెట్లో పల్లి ధర మళ్లీ తగ్గింది. దీంతో ఒక్కసారిగా మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు ట్రేడర్స్ కావాలనే ఇలా చేస్తున్నారని మండిపడ్డారు అనంతరం అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వేరుశనగ పల్లి రైతులు నిరసన వ్యక్తం చేస్తూ జై జవాన్ జై కిసాన్ అంటూ మార్కెట్ యార్డ్ నుంచి పెద్ద ఎత్తున ర్యాలీగా చౌరస్తా వద్దకు చేరుకొని ధర్నా నిర్వహించారు. ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం దోపిడీ రాజ్యంతో ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు రైతు ప్రభుత్వం అని చెబుతుంటారు తప్ప అధికారంలో ఎవరున్నా కూడా ఆరుగాలం పనిచేసే రైతన్నను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు అని ఆవేదన వ్యక్తంచేశారు గత రెండు రోజుల క్రితం పల్లి మద్దతు ధర కోసం దాదాపు 700 మంది రైతులు పెద్ద ఎత్తున నిరసన తెలుపడంతో పాటు.. మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ పై దాడి జరిగిన తీరు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. ఒకరోజు తర్వాత మళ్లీ ధరలు తగ్గడంతో మా రైతుల బతుకులు ఇలానే నాశనం చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం

మిగతా 2లో



# విద్యార్థులు ఒత్తిడి కావొద్దు

### - జిల్లా కలెక్టర్ జి రవి నాయక్




**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా కష్ట పడి చదివి పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు బుధవారం మిడ్జిల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అద్యక్షులు వై .వెంకటేశ్వర్లు అధ్యక్షతన విద్యా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య విశిష్టఅతిథిగా జిల్లా కలెక్టర్ రవి నాయక్, అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు వచ్చే 45 రోజుల పాటు సెల్ ఫోన్ లు పక్కన పెట్టి చదవాలని, కష్టపడి చదివి వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. పదవ తరగతి లో వచ్చే మార్కులు ఇంటర్మీడియట్ లో ప్రవేశానికి,తాము ఎంపిక చేసిన కెరీర్ కు ఉపయోగ పడుతుందని తెలిపారు విద్యార్థి ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే కృషి పట్టుదల ఎంతో అవసరమని చదువుకు మించిన గొప్ప ఆస్తి లేదని కాబట్టి ప్రతి విద్యార్థి చదువులో సత్తాచాటి

మిగతా 2లో

సూర్య
www.suryaa.com

గురువారం
15 ఫిబ్రవరి 2024

## పల్లి రైతుల ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)



చేశారు పబ్లిక్ న్యూసెన్స్ అవుతుంది ధర్నాను విరమించాలని అచ్చంపేట ఎస్సై రాములు రైతులను కోరగా మార్కెట్ అధికారులు లేదా కలెక్టర్ అయిన రావాలి మాకు న్యాయం చేయాలని వారు పోలీసులతో ప్రతి వాదనకు దిగారు అనంతరం మార్కెట్ కమిటీ కార్యదర్శి రైతులతో మాట్లాడి మద్దతు ధర కల్పిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించి మార్కెట్ లోపల అధికారులు ట్రేడర్స్ తో చర్చలు జరిపారు రైతులకు కచ్చితంగా మద్దతు ధర కల్పించాలని తూకం కచ్చితంగా వుండాలని కోరారు

## విద్యార్థులు ఒత్తిడి కావొద్దు

(మొదటి పేజీ తరువాయి)

మిడ్జిల్ మండలంలో వందకు వందశాతం ఉత్తీర్ణతస్థాయి సాధించాలని వారు తెలిపారు పిల్లలు బాగా చదివి వారి కన్నా తల్లిదండ్రులకు వారు చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తేవాలని మిడ్జిల్ మండలంలో విద్యలో దిక్సూచి గ నిలవాలని వారు సూచించారు .మనం చేసే పని ఇష్టం తో చేస్తే మంచి అవకాశాలతో మందుకు వెళతారని అన్నారు. సబ్జెక్ట్ ఫోరం ప్రతినిధులు తయారు చేసిన బిట్ బ్యాంక్ ను ఆవిష్కరించి నట్లు తెలిపారు.రోజు ఉదయం 5 గంటలకు పరీక్షల కు సన్నద్ధం చేసేందుకు ఎలా చదువుతున్నారు తెలుసుకునేందుకు ఉపాధ్యాయులు మేకప్ కాల్ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు మోడల్పరీక్షలు రాసి వెనుక బడిన సబ్జెక్ట్ లపై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. పదో తరగతిలో ప్రతీ విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ అన్నారు. ఇటువంటి కార్యక్రమము నిర్వహించిన చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులందరినీ అభినందించారు. జిల్లా విద్యశాఖదికారి రవీందర్ మాట్లాడుతూ పదవ విద్యార్థులు ఈ నెల రోజుల విద్యా దీక్ష పూనాలని ఈ ,దీక్షలు ద్వారా వంద శాతం పలితాలు ఉండాలని వారుతెలిపారు పరీక్షలను భయబ్రాంతులకు గురి కావద్దు అని మంచిగా చదివి మంచిగా పరీక్షలు వ్రాయాలని వారు తెలిపారు , జాతీయ స్థాయి వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీ వేణు కళ్యాణ్ గారు మాట్లాడుతూ పదోవ తరగతి విద్యార్థులు వారి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకొని చదవాలి అని సూచించారు, విధ్యార్థులు ఉన్న సమస్యల చాలా చిన్నవి వాటిని తీసి వే, మీ దృష్టిని విధ్యపైనే కేంద్రీకరించాలనీ , విద్య లేకపోతే భవిష్యత్ శూన్యం అని తెలిపారు పిల్లలు ఎదుగులలో తల్లితండ్రుల గొప్పతనం గురించి విశదీకరించాడు . విద్యార్థి విద్యల్లో ఎంత ఎదుగుతుంటే సంతోషించే మొదటి వ్యక్తి ఉపాధ్యాయుడే కాబట్టి ఉపాధ్యాయులను విద్యార్థులు జీవిత కాలం గుర్తుంచుకోవాలని వారు సూచించారు అందరితో కలిసి మెలసి ఉండాలనీ స్నేహితులు తమ మైత్రి చిరకాలం కొనసాగించాలని తెలిపారు, విధ్యారిని విధ్యార్థులు తమ వయసుకు మించిన పనులు చేస్తూ జీవితం లో నవ్వుల పాలు కావద్దు అని మీరు కష్టపడి చదివి ప్రతీ ఒక్కరూ ఉత్తీర్ణత సాధించాలని లంచ్ కోసం కాకుండా లైఫ్ కోసం పని చేయాలనీ వారు తెలిపారు ఈ కార్యక్రమం తరువాత మండల పరిధిలోని ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో %ూఎశీ% దుంకుడు శ్రీనివాస్, ఎం.పి.టి.సి.మహ్మద్ గౌస్,తహశీల్దార్ రాజు నాయక్,ఎం.ఈ.ఓ మంజుల దేవి,%వా×% ఆనంద్, %ణతీ% శివకంత్ సంపత్ కుమార్, చేయూత ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, కోశాధికారి ఎం. రాఘవేందర్, ముఖ్య సలహాదారుడు మృత్యుంజయ్ కుమార్ ప్రచార కార్యదర్శి బి శ్రీనివాస్, సభ్యులు బీమ్రజ్, పాషా, జోసఫ్, వసంతకుమార్, రాజా రెడ్డి, ఎం.అశోక్ , ప్రధానోపాధ్యాయులు సుధాకర్, వెంకటయ్య సరస్వతి, బల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై నిర్బంధాన్ని ఆపాలి



**ఉట్కూర్ మేజర్ న్యూస్** మండలం లోని పెద్దపార్ల గ్రామంలో రైతు డిమాండ్లను నెరవేర్చని రైతు పోరాటాన్ని అణిచివేసే కుట్ర చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఊట్కూర్ మండలం పెద్దపార్ల గ్రామంలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ , రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం,ఆధ్వర్యంలో ఢిల్లీలో రైతులకు మద్దతుగా కార్యక్రమాన్ని నిర్వహించారు. 16నా జరిగే సార్వత్రిక సమ్మెను బందును విజయవంతం చేయాలని రైతాంగానికి కార్మికులకు వారు పిలుపునిచ్చారు రైతు డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కురుమూర్తి కిష్టప్ప కృష్ణయ్య అంజప్ప బాలు పాల్గొన్నారు.

## కరుణించు తల్లి

(మొదటి పేజీ తరువాయి)

కళాకారులచే పెద్ద ఎత్తున ఊరేగింపుగా మండలంలోని పలు గ్రామాల నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి నిజరూప దర్శనం చేసుకోవడానికి కలుశాలతో కదిలి వచ్చారు. అమ్మవారి నిజరూప దర్శనం చేసుకున్న ప్రతి భక్తురాలు భక్తుడు తమ యొక్క కోరికలను నెరవేర్చాలని సంకల్పంతో ఉదయం తెల్లవారుజాము నుండి ఒక్కపొద్దులతో అమ్మవారిని స్మరించుకుంటూ అనుకున్న కోరికలు నెరవేర్చాలని సంకల్పంతో అమ్మవారికి తమ మొక్కులను భక్తులు సమర్పించుకున్నారు. అమ్మవారిని నిజరూప దర్శనం సందర్భంగా దర్శించుకుంటే తమ యొక్క కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకముతో కొన్ని గ్రామాలనుండి భక్తులు కలశాలతో పాదయాత్ర చేసుకుంటూ వచ్చారు.

– **అల్లంపూర్ లోని కిటకిటలాడిన భక్త జన సందోహం...** బుధవారం రోజు అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తి పీఠంగా విరాజిల్లుతూ అల్లంపూర్ లోని వెలసిన శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి నిజరూప దర్శనానికై వివిధ దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు కలుశాలతో అల్లంపూర్ పుణ్యక్షేత్రంలోని భక్తులతో కిటకిటలాడాయి. ప్రతి సంవత్సరం అమ్మవారి నిజరూప దర్శనం





భక్తులకు ఒక వరంగా ఉండడంతో వేలాది మంది భక్తులు అల్లంపూర్ పుణ్యాక్షత్రానికి చేరుకొని కలుశాలతో భాజా భజంత్రీలతో వివిధ వేషాదరణలో ఉన్న కళాకారులచే అలంపూరు పట్టణం మారుమోగింది. ఇంత పవిత్రమైన ఈరోజు అమ్మవారిని నిజరూప దర్శనం తిలకించడానికి వచ్చిన భక్తుల మధ్య అల్లంపూర్ పట్టణ కేంద్రంలో జయహో జోగులాంబ జయహో జోగులాంబ అంటూ భక్తులు ముందుకు కదిలారు. పిల్లాపాపలతో మహిళలు పెద్ద ఎత్తున కలశాలను తలపై ఉంచుకొని భక్తిశ్రద్ధలతో అమ్మవారి దర్శనం చేసుకుని పవిత్ర జలగంగాతో అమ్మవారికి అందజేశారు.

– **ఆలయాలలో భక్తులతో కిటకిట...** అష్టదశ శక్తి పీఠంగా విరాజుల్లుతున్న శ్రీ జోగులాంబ దేవి బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో బుధవారం రోజు వేలాదిమంది భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడాయి. శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి నిజరూప దర్శనం చూడటానికి వచ్చిన భక్తులు తమ తమ యొక్క భక్తిశ్రద్ధలతో అమ్మవారి శక్తి పీఠంలో గంటల తరబడి కలశాలను తలపై ఉంచుకొని అమ్మవారి దర్శనానికి నడుము బిగించిన మహిళ భక్తులు తమ యొక్క కోరికలను నెరవేర్చుకునే విధంగా అమ్మవారికి మొక్కులను సమర్పించుకొని అమ్మవారి నిజరూప దర్శనం ను తిలకిస్తూ ముందుకు కదిలారు. ఆలయాలకు వచ్చే భక్తులకు ఆలయ పాలకమండలి ఆలయ అధికారులు ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చేయడం చాలా సంతోషకరమని భక్తులు పాలకమండలి ఆలయ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

– **అమ్మవారి స్వామివారి కళ్యాణోత్సవం...** శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి కళ్యాణోత్సవం ను సాయంకాలం జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో వేదమంత్రాలతో అర్చకులు అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు కళ్యాణోత్సవంలో పాల్గొని అమ్మవారి స్వామివారి పూజలను అందుకున్నారు. ఆలయ పాలకమండలి చైర్మన్ చిన్న కృష్ణయ్య ఈవో పురంధర్ కుమార్ భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయించడంలో ఎంతో సంతోషకరమని భక్తులు వారిని అభినందించారు. జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి వార్ల కళ్యాణోత్సవం నిర్వహిస్తుండగా ఆలయ సాంప్రదాయం ప్రకారం అర్చకులు అమ్మవారికి స్వామివారికి కళ్యాణోత్సవం నిర్వహించి భక్తులు కళ్యాణోత్సవంలో పాల్గొనే విధంగా అర్చకులు భక్తులను ప్రత్యేకంగా ఆశీర్వదించారు.

– **జోగులాంబ సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం...** అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠంగా విరాజిల్లుతున్న శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రోజు జోగులాంబ దేవి నిజరూప దర్శనానికి అమ్మవారి దర్శించుకోవడానికి వచ్చిన వేలాది మంది భక్తులకు జోగులాంబ సేవా సమితి అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు బండారి వెంకన్న బాబు ప్రధాన కార్యదర్శి డిండిగల్ ఆనంద్ శర్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు. అమ్మవారిని స్వామివారిని దర్శించుకున్న అనంతరం తుంగభద్ర పుష్కర ఘాటులోని భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఈ అన్నదానంను ఏర్పాటు చేయడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు.

– **భారీ బందోబస్తు నిర్వహించిన అలంపూర్ ఎస్సై ఏ నాగరాజు...** అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠంగా విరాజిల్లుతున్న శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి నిజరూప దర్శనానికై వేలాది మంది తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ రీతియాజ్ ఆదేశాల మేరకు అల్లంపూర్ ఎస్సై ఏ నాగరాజు పెద్ద ఎత్తున పోలీస్ బందోబస్ నిర్వహించారు. అమ్మవారి స్వామివారి ఆలయాలకు దర్శనానికి వచ్చిన వృద్ధులు వికలాంగులు చిన్నారులు మహిళలకు పోలీస్ సేవలు ఎంతో ఆమోగమని భక్తులు పోలీసులను అభినందించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా పోలీస్ సిబ్బంది చాకచక్యంగా వృద్ధులను వికలాంగులను ప్రత్యేక ఏర్పాట్లు దర్శనానికై పంపించడంలో వారి సేవలు ఎంతో ఆమోగమని భక్తులు కొనియాడారు.

## అడుగంటిన జూరాల

(మొదటి పేజీ తరువాయి)

ఎండలతో నీటి ఆవిరి పెరిగి, జలాశయాల్లో నీరు అడుగంటుతున్నాయి. ఇప్పుడున్న పరిస్థితి ఇలానే కొనసాగితే రానున్న వర్షాకాలంలో భారీ వర్షాలు ఎగువ ప్రాంతాల్లో కురిస్తే తప్ప జూరాలకు కొత్త నీరు వచ్చే అవకాశం లేకపోలేదు. అంత వరకు మంచి నీటికి కటకట తప్పదు. అయితే.. తాగునీటి అవసరాలకోసం కర్నాటకలోని ఆల్మట్టి నుంచి 15 టీఎంసీల నీటిని రాష్ట్రానికి తరలించేందుకు ప్రభుత్వం యత్నిస్తున్నప్పటికీ సాగుభూములను కాపాడే ప్రయత్నం ఎలా చేస్తుందో ప్రశ్నార్థకమైంది. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న మహబూబ్ నగర్ జిల్లాల్లో నీటి ఎద్దడితో కరువు పరిస్థితులు నెలకొంటున్నాయి.

***క్రాప్ హాలీ డే..*** గత యేడాది ఊహించినంత వర్షాలు కురవకపోవడంతో కృష్ణానదీ మీద ఆధారపడి ఉన్న జూరాల ప్రాజెక్టులోకి నీటి మట్టం పెరగలేదు. జూరాల నీటి మట్టం గణనీయంగా పడిపోతున్న నేపథ్యంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అధికారులు ముందస్తుగానే క్రాప్ హాలిడే ప్రకటించారు. జూరాలలో నీటి నిల్వలను దృష్టిలో పెట్టుకొని జూరాల కుడి కాలువ, ఎడమ కాలువల ద్వారా వారబందీ విధించి త్రాగు, సాగుకు నీరందిస్తున్నారు. జూరాలమీద ఆధారపడిన నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ర్యాలంపాడు రిజర్వాయర్ ల ద్వారా సాగు నీరు నిలిపివేశారు. ర్యాలంపాడు గూడెం దొడ్డి రిజర్వాయర్ల నుంచి రెండో పంటకు సాగు నీరు విడుదల నిలిపి వేయడంతో రైతులు యాసంగి పంటలకు వేయడానికి ముందుకు రాలేదు. బోర్లు, బావులు ఉన్న రైతులు మాత్రమే వరి పంటలు, ఆరుతడి పంటలు సాగు చేస్తున్నారు. అడుగంటుతున్న భూగర్భ జలాలు ఉమ్మడి జిల్లాలో గత ఏడాది వర్షాలు కురవక, జురాల జలాశయంలో నీటి నిల్వలు తగ్గడం, చెరువులు, కుంటల్లోనూ నీటి మట్టాలు తగ్గడంతో పాటు జిల్లాలో కొన్ని చోట్ల బోరు బావుల్లో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. ఎండల తీవ్రత పెరగకముందే భూగర్భ జలాలు తగ్గుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గతేడాదితో పోల్చుకుంటే భూగర్భ జలాలు భారీగానే పతనమయ్యాయి. ఎండుతున్న పంటలు వర్షాకాలంలో సాగుకు ఎలాంటి ఇబ్బందులు లేనప్పటికీ ఎండాకాలం నీటి ఎద్దడి అన్నదాతలను తీవ్రంగా వేధిస్తోంది. నిరంతరంగా బోరుబావుల వాడకం, నీటి వృథాతో పడిపోతున్న భూగర్భ జలాలు రైతులకు ఆందోళన కలిగిస్తున్నాయి. పెరిగినసాగు విస్తీర్ణంతో చాలాగ్రామాల్లో అడుగంటిన చెరువులు దర్శనమిస్తున్నాయి. దీంతో పాతాలగంగ పతనమవ్వడంతో అన్నదాతల పొలాలు ఎండి మూగజీవాలకు మేతగా మారుతున్నాయి. కొందరు రైతులు పొలాలను కాపాడుకునేందుకు భగీరథ ప్రయత్నాలు చేస్తు అప్పులపాలవుతున్నారు.

## అమర వీరులకు నివాళులు అర్పించిన సీనియర్ సిటిజన్స్ ఫోరం నాయకులు

**నవాబ్ పేట మేజర్ న్యూస్**..పూల్వామ అమర వీరులకు సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు చిగుళ్ళ పల్లి నర్సింహులు మాట్లాడుతూ దేశ రక్షణలో అమరులైన భారత సైనికుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు బి విజయ్



కుమార్ కే శివసామి వేణునాధం పండరీనాథ్ చంద్రశేఖర్ భీమయ్య రాంరెడ్డి వెంకటరెడ్డి బచ్చు అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల బాలిక మృతికి కారణమైన వారిని శిక్షించాలి - బీఎస్పీ మండల అధ్యక్షులు కాకరజాల యాదగిరి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** సూర్యాపేట రూరల్ మండలం ఇమాంపేట సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని దగ్గుపాటి వైష్ణవి హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను శిక్షించి కఠిన చర్యలు తీసుకోవాలని,హాస్టల్ వార్డెన్ సస్పెండ్ చేయాలని బీఎస్పీ రాజాపూర్ మండల అధ్యక్షులు కాకరజాల యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కళాశాల ప్రాంగణంలో జరిగిన ఫేర్ వెల్ పార్టీలో ఉత్సాహంగా పాల్గొన్న వైష్ణవి ,పార్టీ విశేషాలను వీడియో కాల్ ద్వారా తల్లితో సంతోషంగా చెప్పింది.ఏం జరిగిందో ఏమో కానీ రాత్రి 9:30 గంటల ప్రాంతంలో విద్యార్థులంతా బయట కూర్చుని కూల్ డ్రింక్ తాగుతున్న సమయంలో రూముకు వెళ్ళిన వైష్ణవి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నదన్నారు. వైష్ణవి ఆరోగ్యం బాగాలేదని ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని కాలేజ్ సిబ్బంది సమాచారం ఇవ్వడంతో సూర్యాపేట పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో నివాసం ఉండే వైష్ణవి తల్లిదండ్రులు వచ్చేలోపే కళాశాల సిబ్బంది వెళ్లిపోయారని, తమ కూతురు మరణం పై అనుమానాలు ఉన్నాయని ,తమ కూతురుని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని వైష్ణవి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలి ఇటీవల కాలంలో సంక్షేమ హాస్టల్లో ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి స్థానికంగా హాస్టల్ వార్డెన్లు ఉండకపోవడం నిర్వహణ లోపం వలన ఈ ఘటన జరుగుతున్నట్లు తెలుస్తున్నదని కాకర్జాల యాదగిరి పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని రాయి గడ్డ 1వ వార్డుకు చెందిన తైలం తిరుపతమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందింది. ఈ విషయన్ని మాజీ కౌన్సిలర్ చుక్క రాజు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా, మృతుని కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. కాంగ్రెస్ నాయకులు లక్కాకుల సతీష్ కుమార్ ,పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, కౌన్సిలర్ బ్రహ్మచారి, మండ్ల దేవన్న నాయుడు, నాగులపల్లి రాము, మోహన్ రాజ్, ఏటీఎం మహేష్, తైలం సాయి, సూగురు భాస్కర్, బీసీ చుక్క చింటూ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమర వీర జవాన్ల సేవలు చిరస్మరణీయం



**లింగాల, మేజర్ న్యూస్:** దేశ కోసం ప్రాణాలను అర్పించిన అమర వీర జవాన్ల సేవలు చిరస్మరణీయమని లింగాల హైస్కూల్ హెచ్ఎం శేఖర్ అన్నారు.బుధవారం పుల్వామా డే సందర్భంగా లింగాల హైస్కూలు యందు పుల్వామా దాడిలో అమరులైన వీర జవాన్లకు నివాళులర్పించారు. అనంతరం ఇంపాక్ట్ సంస్థ ఆధ్వర్యంలో మీలో ఎవరు విజేత ప్రోగ్రాంను ఇంపాక్ట్ సంస్థ ప్రతినిధి ఏ శ్రీను నిర్వహించి విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరవింద్, వెంకటరాజు, శంకరయ్య, శ్రీను, విష్ణు, పిడి స్వరూప, చాంప్లి, సుందరయ్య, నిరంజన్, అస్రాఫ్, రహిమ, అహమ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో బుధవారం వసంత పంచమి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వైస్ ప్రిన్సిపాల్ మంతటి క్రాంతి కుమార్ తెలిపారు. కార్యక్రమంలో పురోహితుడు కృష్ణమోహన్ చిన్నారులకు అక్షర అభ్యాసం చేయించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బంధం బాల్ నారాయణ హాజరై వసంత పంచమి విశిష్టతను తెలియజేశారు. కార్యక్రమంలో వివిధ కాలనీల నుండి వచ్చిన పోషకులు. పాఠశాల సమితి కార్యదర్శి మిర్యాల సుధాకరయ్య, కోశాధికారి కట్టా ప్రభాకర్ రెడ్డి,పాఠశాల కార్యదర్శి గార్లపాటి పాండురంగం, కోశాధికారి కోట భాస్కర్, కర్రెం నారాయణ, సిద్ధంశెట్టి బాల్ లింగం,నాగరాజు, ఆచార్యులు ఇందిరమ్మ, స్వప్న, కృష్ణవేణి, ఉదయ కుమారి, మాధవి విద్యార్థులు పాల్గొన్నారు

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన అవసరం : లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కౌశల్ కిశోర్




**లింగాల,మేజర్ న్యూస్:** బ్యాంకు లావాదేవీల్లో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కౌశల్ కిషోర్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన లింగాలలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ప్రారంభించి,ప్రచార కరపత్రాలను,బుక్ లెట్ లను విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లోని గ్రామీణుల్లో సైతం అర్థిక అక్షరాస్యత పెంపొందించుటకు ఈ కేంద్రాలు దోహదపడతాయని అన్నారు. ఆర్థిక వ్యవహారాలు రిజర్వ్ బ్యాంక్ గుర్తించిన ఆర్థిక సంస్థల ద్వారానే చేయాలని సూచించారు. ఈ ఆర్థిక సంస్థలలో ఆర్థిక మోసాలు జరిగితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ బ్యాంకింగ్ అంబుడ్స్ మన్ ద్వారా పరిష్కారం పొందవచ్చు అన్నారు. అనంతరం సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్టేట్ కోఆర్డినేటర్ కె.అశోక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన అవసరమన్నారు. ఆర్థిక మోసాలను అరికట్టడానికి, ఆర్థిక మోసాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఒకవేళ జరిగితే ఫిర్యాదు చేయడానికి- నష్టపరిహారం పొందడానికి సూచనలతో పాటు డిజిటల్ లావాదేవీలపై ప్రజలలో అవగాహన పెంచి చైతన్యవంతులను చేయడానికి ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలు పనిచేస్తాయన్నారు. బ్యాంకులో అందించే సేవింగ్, రుణ పథకాలను, బీమా పథకాలను, సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. పొదుపు ఆవశ్యకత గూర్చి చెప్పడం, బ్యాంకుల్లో ఖాతాలు తెరవడంతో పాటు వాడే విధంగా చూడడం, సామాజిక ఆర్థిక భద్రత పథకాల గూర్చి వివరించడం, సైబర్ క్రైమ్ నిర్మూలన పై అవగాహన, ఆర్థిక మోసాలకు గురైన వారి నుండి ఫిర్యాదులను తీసుకొని నష్టపరిహారం పొందే విధంగా సహాయ సహకారాలను అందిస్తామన్నారు.ఆర్థిక అక్షరాస్యత ద్వారా ఉచితంగా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో కళాజాత బృందం ద్వారా ప్రజలకు ఆటపాటా రూపంలో బ్యాంకింగ్ వ్యవస్థ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్టేట్ కోఆర్డినేటర్ కె అశోక్, నాగర్ కర్నూల్ సిఎఫ్ఎల్ జ్యోతి, శశిపాల్, అచ్చంపేట సిఎఫ్ఎల్ పాండు, పాండు కుమార్, లింగాల సిఎఫ్ఎల్ మన్సూర్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## నియామక ఉత్తర్వులు అందుకునేందుకు హైదరాబాద్‌కు వెళ్ళిన ట్రైనీ కానిస్టేబుళ్ళు



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఎస్సిటీపీసీగా నియామక ఉత్తర్వులు అందుకునేందుకు ట్రైనీ కానిస్టేబుళ్ళు కు వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి ఆదేశానుసారం జిల్లా పోలీస్ కార్యాలయం నుండి అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో బయలుదేరారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ వనపర్తి జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి భాను ప్రకాష్ ముందు ట్రైనీ కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులకు అభినందనలు తెలిపి, పచ్చ జెండా ఊపి ట్రైనీ కానిస్టేబుళ్లను బస్సుల్లో హైదరాబాద్ కు తరలించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ మాట్లాడుతూ చట్టాన్ని పరిరక్షించే అధికారులుగా పోలీస్ శాఖలో అడిగిడుతున్నారని, నేటి నుండి మీకు క్రమశిక్షణ జీవితం అలవడుతుందని, వనపర్తి జిల్లాలకు చెందిన 183 మంది అభ్యర్థులు వున్నారని తెలిపారు. ఇందులో సివిల్, ఏ. ఆర్, స్పెషల్ పోలీస్, ఎక్సైజ్, జైలు వార్డర్స్, పోలీస్ ఐటీ కమ్యూనికేషన్ లకు చెందిన వారు వున్నారని అడిషనల్ ఎస్పీ తెలిపారు. కలెక్టరేట్ ఏవో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలను సాధించడంతో పాటు ప్రజలకు నిరంతరం సేవలందించాలని, విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తో పాటు లైజనింగ్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కులాంతర వివాహం చేసుకున్న ఆదర్శ దంపతులను ప్రభుత్వం ఆదుకోవాలి - కేవీపీఎస్ డిమాండ్




**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్:** కులాంతర వివాహం చేసుకున్న ఆదర్శ దంపతులను ప్రభుత్వం ఆదుకోవాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రాధాకృష్ణ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజ్, ప్రజావాగ్గేయకారులు రాజారాం ప్రకాష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గట్టన్న లు డిమాండ్ చేశారు. బుధవారం కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు భగత్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని కుల వ్యవస్థ భారత దేశంలో ఉందని అన్నారు. దేశంలో కుల నిర్మూలన జరగాలని జ్యోతిరావు పూలే, అంబేద్కర్, కమ్యూనిస్టులు, నాస్తిక వాదులు, అనేకమంది మహనీయులు కుల నిర్మూలన కోసం ప్రాణాలు త్యాగం చేశారని అన్నారు. ఆ రోజుల్లోనే మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శ వివాహాలను పూలదండలు మార్చడం ద్వారా పెళ్లిళ్లు చేశారని అన్నారు. కులాంతర, మతాంతర వివాహాలు ఆదర్శమైనవిగా గుర్తించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కులాంతర వివాహాలు చేసుకున్న వారిపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వీరి కోసం కులాంతర వివాహాలకు ప్రత్యేకమైన రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. వీరికి ప్రభుత్వం రక్షణ కల్పించాలని, కులాంతర వివాహం చేసుకున్న వారికి జీవో 12 ప్రకారం రూ.2 లక్షల 50వేలు ఇవ్వాలని , నేటికీ మన జిల్లాలో కులాంతర వివాహం చేసుకుంటే జంటలకు ఆర్థిక సహాయం అందలేదని, వెంటనే ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. గృహ జ్యోతి కింద ఒక ఇల్లు, పది లక్షల రూపాయలు, ప్రభుత్వ ఉద్యోగాలలో రెండుసార్లు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం కులాంతర వివాహాలు చేసుకున్న వారికి పూలదండలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిస్ జిల్లా నాయకులు మల్లెపు నరసింహ, రవి, బాలకృష్ణయ్య , నరసింహ, లక్ష్మణ్, రామస్వామి , కురుమయ్య , చందు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెను విజయవంతం చేయండి : సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి. జయలక్ష్మి




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి, జయలక్ష్మి తెలిపారు. గ్రామీణ భారత్ బంద్ కు జాయింట్ ఫ్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ అన్ని కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాల ఆల్ ఇండియా ఫెడరేషన్లు, స్కీమ్ వర్కర్ల ఫెడరేషన్లు ,సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చాయన్నారు. కార్మికుల పని ప్రదేశాల వద్దకు వెళ్లి అంగన్వాడి, ఆటో ,మున్సిపాలిటీ ,కాటన్ మిల్, కార్మికులకు సమ్మె యొక్క ప్రాధాన్యతను వివరించారు. అధిక ధరలను నియంత్రించాలని, ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి ఉపాధి చూపాలన్నారు, కార్మికులకు కనీస వేతనం నెలకు 26వేలు ఇవ్వాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాలను రద్దుచేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని జయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు మాట్లాడుతూ కల్వకుర్తిలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా అసంఘటితరంగ కార్మికులు ,స్కీం వర్కర్లు ,మున్సిపల్ భవన నిర్మాణ కార్మికులు కాటన్ మిల్లు కార్మికులు ప్రతిరంగం కార్మికులు వందలాదిమందిగా పాల్గొని కల్వకుర్తిలో ప్రదర్శన నిర్వహించి ఆర్డీఓకు వినపత్రం అందజేయాలని కార్మికులందరికీ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు టి. కిషోర్, గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి లక్పతి నాయక్, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కల్వకుర్తి ప్రాజెక్టు కమిటీ కార్యదర్శి ఏ. జయమ్మ, మండల నాయకురాలు అలివేల ,సుజాత, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు వరలక్ష్మి, ఆటో యూనియన్ మహేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి కాటన్ మిల్ కార్మికులు శేఖర్, భారతీ, రాధా లతా శారదా తదితరులు ఉన్నారు.

## కన్నుల పండువగా శ్రీ వెంకటేశ్వర అలివేలు మంగమ్మ కళ్యాణోత్సవం

### - ఎమ్మెల్యే తరపున పట్టు వస్త్రాల అందజేత



**బిజినపల్లి మేజర్‌న్యూస్ :** మండలం పరిధిలో నిపాలెం గ్రామంలో బుధవారం శ్రీ వెంకటేశ్వర అలివేలు మంగమ్మ కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. వేదపండితుల వేదమంత్రోచ్చరణాల మధ్య, అశేష జనం, భక్తుల మధ్య స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి స్వామి వారి కళ్యాణోత్సవానికి పట్టువస్త్రాలను పంపించారు. ఆలయ అర్చకులకు, అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి పంపిన పట్టు వస్త్రాలను గ్రామస్తులు గంగు కృష్ణవేణి, గంగు ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవిందు, రామకృష్ణ, ఉపసర్పంచి రాములు అందజేశారు. కార్యక్రమంలో జయ కృష్ణ, ఆలయ మాజీ చైర్మన్ శేఖర్ రెడ్డి, సభ్యులు నారాయణరెడ్డి, సురేందర్ రెడ్డి, గంధం వెంకటేశ్వర్లు, సొప్పరి బాలస్వామి తదితరులున్నారు.

## పేదలకు అండగా నిలుస్తున్న మిత్ర ఫౌండేషన్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని వడ్డెర బస్తీకి చెందిన రసియా బేగం అనే వికలాంగు రాలికి కుట్టు మిషన్ ఏర్పాటు కోసం బుధ వారం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు కుడుముల చంద్రకాంత్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులతో కలిసి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద ప్రజలకు మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం చేస్తూ అండగా నిలుస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**వంగూరు మేజర్ న్యూస్.** ఉప్పల పహాడ్ గ్రామానికి చెందిన బాయికాడి రాములు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామ యువకులు బుధవారం పదివేల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి అందజేసి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎండి ఖలీల్ సుంకరి రవి అరవింద్ రెడ్డి రాజు ఆర్కపల్లి బాలయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీతిమ్మప్ప స్వామిని దర్శించుకున్న ఎంపీడీవో



**గద్వాల మేజర్ న్యూస్:** ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని మల్దక ల్ మండల అభివృద్ధి అధికా రిగా బాధ్యతలు చేపట్టిన హరి కృష్ణ శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆయనకు అర్చకులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చ నలు నిర్వహించారు. ఇక్కడ పనిచేస్తున్న కృష్ణయ్య బదిలీ కావడంతో ఆయన స్థానంలో నల్గొండ నుండి వచ్చిన ఎంపీడీవో హరికృష్ణ కు అర్చకులు మధుసూ దనాచారి స్వామి వారి శేష వస్త్రం చరిత్ర పుస్తకాన్ని అందజేశారు. కార్యాలయ సూపరింటెండెంట్ సూర్య ప్రకాశ్ రెడ్డి, చంద్రశేఖర రావు పాల్గొన్నారు.

## బాలరాముడి దర్శనంతో మా జన్మ ధన్యమైంది

### - వనపర్తి సూరి, పల్లే నాగరాజు, లాలు



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రామ మందిరం ప్రారంభోత్సవం, బాలరాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది. తాజాగా రాజాపూర్ మండల కేంద్రానికి వనపర్తి సూరి, పల్లే నాగరాజు, లాలు తదితరులు బాలరాముడి దర్శనం చేసుకున్నారు. రామ్ లల్లా దర్శనంతో మా జన్మ ధన్యమైందని ఈ సందర్భంగా రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన వనపర్తి సురేందర్, పల్లె నాగరాజు, లాలు పేర్కొన్నారు.

# మున్సిపల్ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలి

### - మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహుగౌడ్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** మున్సిపల్ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి సమస్యలు ఫిర్యాదులు రాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ సిబ్బందికి సూచించారు బుదవారం అచ్చంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీహరి రాజు మున్సిపల్ కౌన్సిలర్‌ల సమక్షంలో డయల్ యువర్ మున్సిపల్ చైర్మన్ కార్యక్ర మాన్ని నిర్వహించారు కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తూ మున్సిపల్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు పారిశుద్ధ్య నిర్వహణ విషయంలో సిబ్బందినీ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేయాలన్నారు పట్టణంలో పెరుగుతున్న కాలనీల దృశ్య ప్రతి ఏరియాకు దశలవారీగా సిసిరోడ్లు, అంతర్గత డ్రైనేజ్ .మురికి కాలువల నిర్మాణం చేపడతామని డయాల్ యువర్ చైర్మన్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు.చెత్త బండ్లు అన్ని ప్రాంతాలకు పోవడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, చెత్త బండ్లు ప్రతి ఏరియాకు ప్రతి ఇంటి వద్దకు వెళ్లాలని చెత్త బండ్ల డ్రైవర్లు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇతరులకు అప్పజెప్తామని హెచ్చరించారు. వార్డు అధికారులు కూడ తమ పరిధిలోని సమస్యలను సాధ్యమైనంత వరకు పరిష్కరించాలని, కార్యాలయంకు ఫిర్యాదులు వచ్చేవరకు చూస్తూ ఊరుకోకూడదని వార్డు అధికారులకు చైర్మన్ కమిషనర్ శ్రీహరి రాజు చురకలు అంటించారు.రానున్న వేసవిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండే ప్రమాదం ఉందని, వాటిని దృష్టిలో పెట్టుకొని మిషన్ భగీరథ తాగునీటిని వృధాగా వదలకూడదని ఇంటి యజమానులు నల్లకు దమ్మీలు బిగించుకోవాల న్నారు. అలాగే ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించటం వలన మానవ మనుగడకే ప్రమాదం ఏర్పడుతుంది..ఉపయోగించిన ప్లాస్టిక్ కవర్లు మురికి కాలువల్లో వేయటం వల్ల మురికి నీరు కాలువలు నిండుకొనటం వల్ల దుర్వాసన, దోమల సమస్య ఏర్పడుతుందని కాబట్టి ప్రజలు వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లు నిషేధానికి సహకరించాలి చెత్తను కచ్చితంగా చెత్త బండ్ల వారికి ఇవ్వాలని సూచించారు. కౌన్సిలర్లు గౌరిశంకర్,రమేష్ రావు,మన్ను పటేల్, అంతటి శివ, శ్రీనివాసులు, నాయకులు ఆకుల వెంకటేష్,చందు మున్సిపల్ పట్టణ ప్రణాళిక విభాగ అధిపతి మనోజ. జూనియర్ అసిస్టెంట్ ఎండీ గౌస్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు దరఖాస్తుల ఆహ్వానం - జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి రామ్ లాల్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల ఎంపికకు జిల్లాలోని ప్రైవేట్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి రామ్ లాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకంలో రెసిడెన్షియల్ విద్యార్థులకు ట్యూషన్, హాస్టల్ వసతి రెండు జతల దుస్తులు పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలకు ప్రతీ విద్యార్థికి రూ.42 వేలు చెల్లిస్తుందని తెలిపారు. 2024 విద్యా సంవత్సరంలో డేస్కాలర్ విద్యార్థికి రూ.28 వేలు చెల్లిస్తుందన్నారు. ఈ పథకంలో మూడు సంవత్సరాలు పూర్తి అయిన పాఠశాలలు తిరిగి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల కోసం కలెక్టరేట్ జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈనెల 19 తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. 1. %ఇ.జు.ా/ఇూజు% గుర్తింపు ఉత్తర్వుల కాపీ, పాఠశాలల మేనేజ్ మెంట్ వివరములు, తరగతులవారిగా మొత్తం విద్యార్థుల సంఖ్య, యస్సీ విద్యార్థుల సంఖ్య, గత అయిదు సంవత్సరములలో 7%ష్ట్ర% తరగతి మరియు 10%ష్ట్ర% తరగతులలో ఉత్తీర్ణత మరియు మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత అయిన వారి సంఖ్య. 2. పాఠశాలలోని తరగతి మరియు నివాసగదులు, టాయ్ లెట్స్ మరియు బాత్ రూముల సంఖ్య. 3. కంప్యూటర్ లాబ్ వివరములు, పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పేర్లు విద్యార్హతలు,పనిచేయు చున్న తేది వివరములు. 4. పాఠశాలలో విద్యార్థుల నుండి తీసుకొను చున్న ఫీజుల వివరములు. (ట్యూషన్ ఫీజు, బోర్డింగ్, దుస్తులు, స్టేషనరీ, బూట్లు మొత్తం రూపాయలు). 5. పాఠశాల ఫీజు డి. ఎ.ఎఫ్. ఆర్. సి(%ఇఖీ=జ%) వారు ఆమోదించినదా? లేదా నే వివరాలను సమర్పించాలని ప్రకటనలో ఆయన కోరారు

## ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



**మహబూబ్ నగర్ విద్యా విభాగం మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ప్రథమ సం. విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలను ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ లో జనరల్ విద్యార్థులకు 20 మార్కులు, ఒకేషనల్ విద్యార్థులకు 10 మార్కులున్నందున జిల్లాలోని అన్ని కళాశాలల ప్రిన్సిపాళ్లకు, ఆంగ్ల అధ్యాపకులకు జూమ్ మీటింగ్ ద్వారా పరీక్ష నిర్వహణకు సంబంధించిన సూచనలు, విషయ నిపుణులచే ఆంగ్ల భాషా నైపుణ్య పరీక్ష కు సంబంధించి సలహాలు విస్తృతంగా తెలియ జేసారు. డీఐఈఓ వివరాలు తెలియజేస్తూ, ఇంటర్ బోర్డు ఆధ్వర్యంలో ఈ నెల 16 న నిర్వహించే ఆంగ్ల పరీక్షకు గాను 10973 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, ఉదయం 9 గం.కు ప్రారంభమయ్యే ఈ పరీక్షకు ప్రతీ 50 మంది కి ఒక బ్యాచ్ చొప్పున పరీక్ష నిర్వహించడనికి ప్రిన్సిపాళ్లు తగు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఆంగ్లం పరీక్షలో కమ్యూనికేషన్ ఫంక్షన్, జస్ట్ ఎ మినట్, రోల్ ప్లే, రికార్డ్ కు 4 మార్కుల చొప్పున 16 మార్కులు ముందస్తుగా నమోదు చేసుకొని సిద్దంగా ఉండాలని, 4 మార్కులకు గాను పరీక్ష నిర్వహించి విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలు పెంపొం చాలని సూచించారు. విద్యార్థుల్లో విన్న విషయాన్ని అర్థం చేసుకొని, ప్రశ్నలకు జవాబులు రాసే నైపుణ్యాన్ని పెంచడానికి ఈ పరీక్ష దోహద పడుతుందని అన్నారు. విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలతో పాటు ఆంగ్ల భాషలో మాట్లాడడానికి విద్యార్థుల్లో ఉండే భయాన్ని దూరం చేయడానికి ఇంటర్ బోర్డు ఈ ప్రణాళిక ను రూపొందించిందని అన్నారు. బోర్డు నిబంధనల మేరకు ఈ సం. నుండే ప్రారంభిస్తున్న ఈ కొత్త పరీక్షను సజావుగా నిర్వహించడానికి ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు కళాశాల స్థాయిలో తగు రీతిలో ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఈ నెల 17 న నైతిక విలువలు మరియు 19 న పర్యావరణ పరీక్షలను సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జూమ్ మీటింగ్ లో డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్, విషయ నిపుణులు వెంకట్ రెడ్డి మరియు మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ దంపతులను ప్రభుత్వం ఆదుకోవాలి : సీఐటీయూ రాష్ట్ర నాయకులు గోపాల్



**పాలమూరు మేజర్ న్యూస్:** కులాంతర వివాహం చేసుకున్న ఆదర్శ దంపతులను ప్రోత్సహించేలా జీ ఓ - 12 ప్రకారం 2.50 లక్షలు ఆర్థిక సహాయం ఇచ్చి ఆదుకోవాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం. కురుమయ్య డిమాండ్ చేశారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రం లో కులాంతర వివాహ లు వారితో అభినందన సభ ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్యం రాజు అధ్యక్షతన జరిగింది. ఈ అభినందన సభ ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని కుల వ్యవస్థ భారతదేశంలో ఉందన్నారు. దేశంలో కుల నిర్మూలన కోసం జ్యోతిరావు పూలే, డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్, కమ్యూనిస్టులు, నాస్తిక వాదులతో పాటు ఎంతో మంది మహనీయులు కుల నిర్మూల కోసం ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. పూలదండలు మార్చడం ద్వారా ఆదర్శ పెళ్లిళ్లు చేశారని వివరించారు. కులాంతర, మతాంతర వివాహాలను ఆదర్శవంతమైనవిగా ప్రభుత్వాలు గుర్తించాలని నడిమాండ్ చేశారు. రాష్ట్రంలో కులాంతర వివరాలు చేసుకున్న వారిపై దాడులు, హత్యలు నివరించాలని, వీరి కోసం కులాంతర వివాహాల ప్రత్యేకమైన రక్షణ చట్టం తీసుకురావాలని, రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రోత్సాహం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పెండింగ్ లో ఉన్న ఆర్థిక సహాయం వెంటనే ఇవ్వాలని, గృహ జ్యోతి కింద ఒక ఇల్లు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 10 లక్షల రూపాయలు, ఉద్యోగాలలో 2 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం కులాంతర వివాహాలు చేసుకున్న వారికి పూలదండలు వేసి, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కెపిఎస్ పట్టణ అధ్యక్షులు ఆది విష్ణు, సిఐటియు నాయకులు చంద్రకాంత్, రాజ్ కుమార్ పాల్గొన్నారు

## పుల్వామా జవాన్లకు ఘన నివాళి - ఏబీవీపీ ఆధ్వర్యంలో తిరంగ జెండా ర్యాలీ



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో 150 మీటర్ల పొడవుతో తిరంగ జెండా ర్యాలీ నిర్వహించారు. ఈ తిరంగా జెండా ర్యాలీని రిటైర్ సైనికులు గీత్ రెడ్డి, శ్రీను ,రమేష్, గోపాల్ కలిసి జాతీయ జెండాలతో ప్రారంభించారు. ఈ సందర్భాని ఉద్దేశించి ఏబీవీపీ నాయకులు హన్మగళ్ళ బాల్ రాజ్ , మండల్ కార్యదర్శి రఘు మాట్లాడుతు సరిగ్గా ఐదు సంవత్సరాలు గడుస్తుంది నేటితో ఇది తలచుకుంటేనే కన్నీళ్లు తప్ప మాటలు రావడం లేదన్నారు. పోలీస్ కానిస్టేబుళ్లు రామ్ జి, ఆనంద్, గ్రామపెద్దలు, కావలి రామకృష్ణ, వనపర్తి నర్సింలు, డా”ఆనంద్, కాకర్ల యాదగిరి, గంగాధర్, ఉపాధ్యాయుల బృందం, ఏబీవీపీ కార్యకర్తలు మండల్ రాఘవేందర్, హన్మగళ్ళ బాల్ రాజ్, పవన్ ప్రభ, శివ, ప్రేమ్, విగ్నేష్, సాయి, మణికంఠ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కుమారుడి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు దుస్తులు బహుకరించిన జగదీష్ రావు



**అయిజ రూరల్ న్యూస్ :** అయిజ మండలం ఉత్తనూరు గ్రామ నివాసి అయిన సుధాకర్ రావు తన కుమారుడిని చిన్న వయసులోనే కోల్పోయాడు. కుమారుడు చిన్న వయసులోనే మరణించడం వల్ల తీవ్ర దుఃఖంలోకి వెళ్లిన తండ్రి కుమారుడి జ్ఞాపకార్థం పాఠశాలలోని విద్యార్థులకు దుస్తులు ఇచ్చి తన బాధను కొద్దిగా వరకు తగ్గించుకుంటున్నట్లు తెలిపారు. కుమారుడుని ఎలాగో తిరిగి పొందలేనని ఈ పిల్లలలో ఈ విద్యార్థులలో నా కుమారుడుని చూసుకుంటూ వారికి ఇలా జ్ఞాపకార్థంగా దుస్తులు ఇవ్వడం అనేది మంచిగా భావిస్తున్నాని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి సర్వేశ్వరా చారి మరియు సాంసంన్ మాట్లాడుతూ మా పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏ విధంగా దుస్తులు పంపిణీ చేసి పేద విద్యార్థులకు సహాయపడినందుకు ఆయనకు మా పాఠశాల తరఫున మన అధ్యాపకులు తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, అరుణ, చాణక్య, రవి, లక్ష్మీరెడ్డి, విద్యార్థి విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు.

## సంతూర్ ఉమెన్ స్కాలర్షిప్‌కు నలుగురు ఎంపిక



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సంతూర్ ఉమెన్ స్కాలర్షిప్ కు నలుగురు అమ్మాయిలు సోనీ,పూజిత, నాజ్ కతున్, హసిబా బేగం లు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్ శర్మ తెలిపారు స్కాలర్షిప్ నిబంధనల ప్రకారం వారు ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో చదివి డిగ్రీ కూడా ప్రభుత్వ కళాశాలలో చదివినట్లు అయితే దీనికి అర్హత సాధిస్తారన్నారు డిగ్రీ పూర్తయ్యే వరకు మూడు సంవత్సరాల పాటు సంవత్సరానికి 24 వేల రూపాయల చొప్పున విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు అభినందించారు

## రక్త దాన శిబిరం విజయవంతం



**పాలమూరు మెజర్ న్యూస్ :** జిల్లా కేంద్రం లోని మౌంట్ బాసిల్ పాఠశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. పుల్వామా దాడిలో అమరులైన వీర జవాన్ల స్మారకార్థం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ను రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ నటరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు. పాఠశాల సిబ్బంది పెద్ద యెత్తున రక్త దానం చేశారు. పాఠశాల నిర్వాహకులు పూజిత, మోహన్ రెడ్డి, చంద్ర కళా వెంకటయ్య, శిరీష, ప్రవీణ్, సుశాంత్, సురేష్ పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

### - రుణాలు పొందిన వారికి వ్యక్తిగత ప్రమాద బీమా అధ్యక్షులు సత్తు భూపాల్ రావు





**ఉప్పునుంతల, మేజర్‌న్యూస్:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు జిల్లా నాబార్డు సూచన మేరకు డిసిసిబి అచ్చంపేట బ్రాంచ్ వారు రైతులకు, బ్యాంకు ఖాతాలు మరియు రుణాలపై సంఘ అధ్యక్షులు సత్తు భూపాల్ రావు గారు, ఏజీఎం అభయ్ కుమార్ అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు పంట రుణాలు పొంది ఆ యొక్క రుణాలు సకాలంలో చెల్లించిన వారికి అనుకోకుండా ఏదైనా ప్రమాదము జరిగినచో వారికి సంఘం వ్యక్తిగత ప్రమాద బీమా చెల్లించడం జరుగుతుంది అన్నారు అదేవిధంగా మా సంఘం ద్వారా 3852 మంది సభ్యులకు వ్యక్తిగత ప్రమాద బీమా చెల్లించడం జరిగింది. సభ్యులలో విగ్నేష్ పూర్ గ్రామ వాసి చిలికేశ్వరం బొజ్జెమ్మ 28.04.2023 రోజున పిడుగుపాటుకు గురై చనిపోవడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు ఈ రోజు సంఘ అధ్యక్షులు శ్రీ సత్తు భూపాల్ రావు, డైరక్టర్లు సూరం నారాయణ్ రెడ్డి, ఆలూరి శ్రీను, సంఘ సిబ్బంది చేతులమీదుగా 2,00,000 రూపాయల చెక్కును అందివ్వడం జరిగింది అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని రైతులు వ్యవసాయ సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హాయంలోనే అంతర్గత రోడ్లకు మహర్దశ : రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య



**లింగాల, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే పల్లెలలోని అంతర్గత రోడ్లకు మహర్దశ వచ్చిందని రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య అన్నారు. బుధవారం ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద పాత రాయవరం గ్రామంలో పది లక్షల వ్యయంతో నిర్మించిన పనులను పరిశీలించారు. అదేవిధంగా రాయవరం గ్రామంలో 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్ల పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు ఏదో ఒక రూపంలో ప్రతి గడపకు అందించుటకు ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా పనిచేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను పక్కగా అమలు చేయడానికి అడుగులు వేస్తూ రెండు పథకాలను కార్యరూపంలో తీసుకొని వచ్చిందని గుర్తు చేశారు. మరో రెండు పథకాలను అమలు కోసం చర్యలు చేపట్టిందన్నారు. గ్రామాల అభివృద్ధితోనే తెలంగాణ రాష్ట్ర పురోభివృద్ధి చెందుతుందని అందులో భాగంగానే ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు చేపట్టారని అన్నారు. గ్రామాలలో అంతర్గత రోడ్లను సీసీలుగా ఏర్పాటు పనులను చేపట్టడం చేపట్టడంతో గ్రామాల రూపు రేఖలు మారి ప్రజలకు సౌకర్యవంతంగా రోడ్లు మారాయని అన్నారు. లింగాల మండల సమాగ్రాభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రత్యేకంగా చొరవ తీసుకోవడం హర్షణీయమని అన్నారు.

## అమ్మాయిలు లైంగిక దాడుల పై అప్రమత్తత కలిగి ఉండాలి : చైల్డ్ లైన్ కేసు వర్కర్ రవిరాజు



**వనపర్తి రాజీవ్ చౌరస్తా, మేజర్ న్యూస్ :** అమ్మాయిలు లైంగిక దాడుల పై అప్రమత్తత కలిగి ఉండాలని చైల్డ్ లైన్ కేసు వర్కర్ రవిరాజు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ చక్ర హైస్కూల్లో బుధవారం చైల్డ్ యాక్ట్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ లైన్ కేసు వర్కర్ రవిరాజు మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్2006 ఆక్ట్ గురించి , చైల్డ్ లేబర్ 1986యాక్టు గురించి వివరించారు. అమ్మాయిలకు ముఖ్యంగా గుడ్ అండ్ బ్యాడ్ టచ్ గురించి తెలిపారు. అమ్మాయిలు లైంగిక దాడుల గురించి తెలుసుకోవాలని వాటిని ఎదుర్కొనే దిశగా ప్రయత్నించాలని, అమ్మాయిలు ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని తెలిపారు. అమ్మాయిలు లవ్ అండ్ అట్రాక్షన్ బారినపడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని అబ్బాయిలు కూడా అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లయితే పోక్సో యాక్టు 2012 ప్రకారం జైలు శిక్ష విధించబడుతుందని , బాల కార్మికులుగా 18 సంవత్సరాల కన్నా తక్కువ వయసు ఉన్నట్లయితే వారిని వెంటనే 1098 కుసమాచారం ఇవ్వాలని విద్యార్థులను ఉద్దేశించి అవగాహన కార్యక్రమంలో వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఐసిపిఎస్ నరేష్ కుమార్ , స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేరుశనగకు మద్దతు ధర ఇవ్వాలి : సీపీఐఎం



**పాలమూరు మేజర్‌న్యూస్:** రైతులు పండించిన వేరుశనగకు మద్దతు ధర ఇవ్వాలని సిపిఐఎం సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ కురుమూర్తి డిమాండ్ చేశారు. ఆ పార్టీ నాయకులు చంద్రకాంత్, రాజ్ కుమార్, సురేష్ లతో కలిసి బుధవారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డు సందర్శించి, వేరుశెనగ పంటను అమ్ముకునేందుకు వచ్చిన రైతుల సమస్య లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్కెట్ యార్డ్ కమిటీ సెక్రటరీ శ్రీనివాసులును కలిసి పల్లిధరలపై చర్చించారు. పల్లికి ఎగుమతి పర్మిషన్ లేకపోవడంతో ధర పడిపోయిందని గరిష్టంగా 6,500 కనిష్టంగా 4200 ధర పలకడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని,రైతులకు కనీసం మద్దతు ధర కల్పించాలని,స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ నిర్లక్ష్యము వల్లే రైతు పండించిన పంటకు ధరలు పడిపోతున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈ నెల 16 తేదీన జరిగే సమ్మెలో రైతు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలియజేయాలని రైతులను కోరారు.

## చిన్న చింతకుంట ఎంపీడీవోగా సుధాకర్ రెడ్డి



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్** లోక్ సభ ఎన్నికల నిబంధనల ప్రకారము ప్రభుత్వం చేపట్టిన అధికారుల బదిలీల ప్రక్రియ లో భాగంగా చిన్న చింతకుంట మండల నూతన ఎంపీడీవోగా సుధాకర్ రెడ్డి బుధవారం పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది చిన్నచింతకుంట ఎంపీడీవోగా విధులు నిర్వహించిన. శ్రీనివాస్ రెడ్డి .సిద్దిపేట జిల్లాకు బదిలీపై వెళ్లడం జరిగింది ఆయన స్థానంలో నారాయణపేట జిల్లా మద్దూరు మండలం ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహించిన సుధాకర్ రెడ్డి చిన్న చింతకుంట మండల ఎంపీడీవో గా బదిలీపై రావడం జరిగింది ఈ సందర్భంగా నూతనంగా ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన సుధాకర్ రెడ్డికి ఎంపీడీవో కార్యాలయం సూపరి డెంట్ .మొహసిన్. సీనియర్ అసిస్టెంట్. మద్దిలేటి. జూనియర్ అసిస్టెంట్. వెంకట్రాము లు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం ఎంపీడీవో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు మండల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీవో కోరారు

## శివాజీ విగ్రహానికి విరాళం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** దేవరకద్ర మండల కేంద్రంలోని గోపన్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణం కోసం గోపన్ పల్లి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ హై స్కూల్ 2001 ఎస్ఎస్సి బ్యాచ్ వారు 25,116 రూపాయలను విరాళంగా శివాజీ కమిటీ సభ్యులకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 2001 ఎస్ఎస్సి బ్యాచ్ వారికి గోపన్ పల్లి గ్రామ ప్రజలు, యువకులు, నాయకులు, అభిమానులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మార్గదర్శి పాఠశాలలో పిల్లలకు అక్షరాభ్యాసం



**మాగనూరు మేజర్ న్యూస్.** మార్గదర్శి పాఠశాలలో బుధవారం వసంత పంచమి సందర్భంగా 11 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ అధ్యక్షులు జి. ప్రహ్లాద రెడ్డి ,ఇన్చార్జి ప్రిన్సిపల్ వనిత, నాగేశ్వరి ,లింగంపల్లి రేణుక , మాగనూర్ రేణుక, నర్మదా, మహేష్ ,రమేష్ గౌడ్, ఆకాష్ గౌడ్, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కమిషనర్ మహేష్ రెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ ఉద్యోగులు



**పాలమూరు మేజర్న్యూస్ :** మున్సిపల్ చైర్మన్గా ఎన్నికైన ఆనంద్ గౌడ్ను, మున్సిపల్ కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన మహేష్ రెడ్డిలను బుధవారం మహబూబ్నగర్ మున్సిపల్ ఉద్యోగులు పుష్పగుచ్చాలు అందించి ,శాలువాలు తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగులు వెంకటయ్య, ఉదయ్ కుమార్ ,సుబూర్, మైబు ,అశోక్ ,చంద్రశేఖర్, రంగయ్య పాల్గొన్నారు.

## పలు శుభ కార్యాలకు హాజరైన మాజీ మంత్రి, మాజీ ఎం.పి

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్:** పట్టణములో జరిగిన పలు శుభ కార్యాలలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎం.పి రావుల చంద్రశేఖ రరెడ్డిలు పాల్గొన్నారు పట్టణములో జరిగిన పెళ్ళిళ్ళు, గృహప్రవేశలకు హాజరై వధువరులను ఆశీర్వదించారు. బి.ఆర్. యస్ కౌన్సిలర్ పాకనాటి కృష్ణ కూతురు వనజ వివాహం పవన్తో జరిగింది. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, రావుల చంద్రశేఖర్రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాజానగరం బి.ఆర్.యస్ నాయకులు నక్క చంద్రయ్య కుమారుడు బాలరాజు మేస్త్రీ కుమారుడు వినోద్ సాగర్ వివాహాలకు హాజరయ్యారు. గన్నోజు లక్ష్మి, శివప్రసాద్ వివాహానికి, బి.జె.పి మాజీ అధ్యక్షులు రామ్ మోహన్ గృహప్రవేశానికి హాజరయ్యారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి వెంట చైర్మెన్ గట్టు యాదవ్, వాకిటి శ్రీదర్, పలుస రమేష్ గౌడ్, కురుమూర్తి యాదవ్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కోళ్ల వెంకటేష్, గంధం పరంజ్యోతి, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, సతీష్ కుమార్ రెడ్డి, పలువురు కౌన్సిలర్స్, నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న జెడ్పి చైర్ పర్సన్ సరిత



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన కురువ రాముడు గోవిందమ్మ కుమారుడు వీరేష్ వివాహ వేడుక మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో జరిగింది వీరిని జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు, పెదొడ్డి రామకృష్ణ,జగదీష్,ధరూర్ రవి,బోయ మల్లన్న, దడవాయి నరసింహులు,యర్సన్ దొడ్డి గోవింద్, జంబయ్య, దర్శిల్లి,పరుశ, సవారన్న, అంజి తదితరులు ఉన్నారు.

## శుభకార్యాల్లో పాల్గొన్న ప్రముఖ సామాజికవేత్త



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** రాజోలి గ్రామానికి చెందిన భీమ్ రాజ్ వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖ సామాజికవేత షేక్ అబ్దుల్ జాంగిర్ ,రాజోలి మాజీ సర్పంచ్ కృష్ణవేణి రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ పాపిగాని ఆంజనేయులు, కారోబార్ రాజు, బుడ్డ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ పర్యటనకు భారీ బందోబస్తు

**నారాయణపేట మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 18 వ తేదీన తెలం గాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి %ూ%. రేవంత్ రెడ్డి కోస్గి పర్యటన సందర్భంగా వివిధ అభివృద్ధి పనులు, శంకు స్థాపన లు చేయు సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ %×ూ%, పోలీసు అధికారులతో కలిసి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఎలిప్యాడ్, సభా స్థల ప్రాంగణం వద్ద బరికెడ్స్ ఏర్పాటు, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోస్గి సిఐ సోమ నర్సయ్య, %ాదీ% సిఐ రామ్ లాల్, %ా×% లు శేఖర్ గౌడ్, రామ్ లాల్ మొదలగు వారు పాల్గొన్నారు

## గండీడ్ మండలం నూతన ఎంపీడీవోగా దేవన్న



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలం నూతన ఎంపీడీవో గా దేవన్న బాధ్యతలు చేపట్టారు. ఈయన నాగర్ కర్నూలు జిల్లా బల్మూర్ మండలం నుంచి గండీడ్ మండలానికి బదిలీపై వచ్చారు.ఎంపీడీవో దేవన్న ను ఎంపీవో శంకర్ నాయక్,ఆఫీస్ సిబ్బంది,పంచాయతీ సెక్రెటరీలు ఘనంగా సన్మానించారు.

## %ూ=ుఖ% జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక





**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** %ూ=ుఖ% తెలంగాణ నాగర్ కర్నూల్ జిల్లా సమావేశంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు గౌరవనీయులు గాలి రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ %ా%. యుగేందర్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరైనారు.. సంఘం పటిష్టత కొరకు సంఘ బాధ్యత ఉన్నవారందరు సభ్యులకు సభ్యత్వం చేయించుటకు ప్రయత్నం చేయాలనీ వారు సుంచించారు. అదేవిధంగా %ుజు% ఉత్తీర్ణత లేకున్నా పదోన్నతులు ఇవ్వాలని, 317 జీవో ద్వారా నష్టం పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయటం కోసం ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామన్నారు. త్వరలోనే ఉపాధ్యాయులందరికీ వారి స్థానికతను బట్టి వారు కోరుకునే స్థానాలు ఇవ్వాలని వారు తెలియజేశారని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. వేసవి సెలవు లోపు స్పౌజ్ వారికి బదిలీలు జరుగుతాయని ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా తమ సంఘం కృషి చేస్తుందని తెలియజేసారు. నేడు నిర్వహించిన సమావేశంలో చర్చించి ఏకగ్రీవంగా తీర్మానించిన అంశాలు 1.జిల్లా నూతన కమిటీ ఎన్నిక 2. సంఘ పటిష్టత కొరకు తీసుకోవాల్సిన చర్యలు. జిల్లా అధ్యక్షులు – జి లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి %ా%. సాయి రెడ్డి,.జిల్లా కోశాధికారి –%ూ%. శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగారెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అమర్ సింహా రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వేణుగోపాల్, జిల్లా మహిళా ఉపాధ్యక్షులు జ్యోత్స్న రాష్ట్ర ఉపాధ్యక్షులు– నందకిషోర్ జిల్లా మహిళా కార్యదర్శి–శ్రీవాణి. రాష్ట్ర అసోసియేట్ – అధ్యక్షులు బురాన్ లు ఎన్నికయ్యారు. నిర్వహించిన ఈ ఎన్నికల కార్యక్రమానికి ఎన్నికల అధికారులు %్% శ్యాంబాబు అధ్యక్షులు మహబూబ్నగర్ జిల్లా ఎన్నికల పరిశీలకులుగా %వీ%. నాగిరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ మహబూబ్నగర్ జిల్లా వ్యవహరించారు.

## ఎస్ఐ.రవి సన్మానించిన జంగయ్య యాదవ్



**వెల్దండ.** ఇటీవల నూతనంగా ఎస్ఐగా నియమితులైన ఎం.రవినీ జియగుడా యాదవ సంఘం అధ్యక్షుడు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ అధ్వర్యంలో వెల్దండ పోలిస్ స్టేషన్లో బుధవారం ఘనంగా సన్మానిచ్చారు. పూల మాలలు వేసి శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నారకట్ల రమేష్ యాదవ్ , శ్రీనివాస్ యాదవ్ , రవీందర్ యాదవ్, మల్లేష్ యాదవ్ , మహిపాల్ నాయక్ , అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## బదిలీపై వెళ్తున్న అధికారులకు ఘనంగా సన్మానం



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలం తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తూ బదిలీపై వెళ్తున్న డిప్యూటీ ఎమ్మార్వో ఇంతియాజ్, ఆర్ఐ రఘు, సర్వేయర్ ఆనంద్,టైపిస్టు లాలు ను గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి ఘనంగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగలక్ష్మి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## కృష్ణ ఎంపీడీఓగా ఏ.జానయ్య



**కృష్ణ మేజర్ న్యూస్:** లోకసభ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన అధికారుల బదిలిలో భాగంగా కృష్ణ మండల నూతన ఎంపీడీఓ గా ఏ.జానయ్య బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీఓగా విధులు నిర్వర్తించిన యశోదమ్మ మహబూబ్నగర్ జిల్లాకు బదిలీ చేయగా. ఆమె స్థానంలో సూర్యపేట జిల్లా నుంచి ఏ.జానయ్య ఇక్కడికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపిఓ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో జానయ్యకు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ మండల సమస్యల పరిష్కారానికి అన్ని విధాల కృషి చేస్తానని, మండల అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శుల బదిలీ మండలంలో 13 గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను ఒకేసారి బదిలీ చేశారు.వారి స్థానంలో నూతన పంచాయతీ కార్యదర్శులు నియమితులై బుధవారం బాధ్యతలు చేపట్టారు.

## శుభకార్యాల్లో పాల్గొన్న టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ



**కౌకుంట్ల మేజర్ న్యూ స్:** మండల కేంద్రం లోని వివిధ వివాహ శుభకార్యాల్లో, పాల్గొని నూతన వధూవరుల ను ఆశీర్వదించిన టీపీసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి మరియు కౌకుంట్ల కాంగ్రెస్ నాయకులు కిషన్ రావు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఏసీపీ కిషన్కు ఘన సన్మానం



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లలో ఎస్ఐగా, సీఐగా విధులు నిర్వహించిన బంటు కిషన్ ను బుధవారం చేవెళ్ల అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ (ఏసీపీ)గా బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లలో పని చేసే సందర్భంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించిన ఏసీపీ కిషన్కు వనపర్తి జిల్లాలోని వివిధ మండలాల్లో పెద్ద ఎత్తున అభిమానులు ఉన్నారు. చేవెళ్ల ఏసీపీ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్న ఆయనను జిల్లా వ్యాప్తంగా ఘనంగా సన్మానించారు. కొత్తకోట పట్టణానికి చెందిన విశ్వనాథం, సాయితేజ, నరేష్ సాగర్, తదితరులు ఏసీపీ కిషన్ ను శాలువా, పూలమాలలతో సన్మానించారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



**వంగూరు మేజర్ న్యూస్.** విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం మండల పరిధిలోని ఉల్పర గ్రామానికి చెందిన సయ్యద్ ఇమ్రాన్ అహ్మద్( 33 )తన ఇంటి వద్ద మంచినీటి పంపు మోటార్ ఆన్ చేయగా నీళ్లు రాకపోవడంతో మోటార్ ను పట్టుకొని చెక్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి కింద పడిపోగా వెంటనే ఇమ్రాన్ సోదరుడు సల్మాన్ అహ్మద్ చూసి కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ డాక్టర్ పరిశీలించి ఇమ్రాన్ అహ్మద్ మృతి చెందినట్లుగా నిర్ధారించారు. మృతుని తండ్రి ఇంతియాజ్ అహ్మద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి మహేందర్ తెలిపారు.

## విద్యుత్ షాక్తో యువతీ మృతి



**మద్దూరు మేజర్ న్యూస్ :** గండేడ్ మండలం పగిడాల గ్రామ పరిధిలోని పరుగుల తాండలో కరెంటు షాక్తో పూజ(18)మృతి కొత్తపల్లి మండలం కొత్తపల్లి తండాకు చెందిన విస్లావత్ విజ్జు శంకర్ నాయక్ దంపతుల రెండో కుమార్తె కుమారి పూజ తన బంధువుల గ్రామమైన పరుగుల తాండాలో జరిగే తుల్జా భవాని పండగకు వెళ్లగా విద్యుత్ షాక్ తో మరణించడం జరిగిందని ఇది పూర్తిగా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే అనీ పూజ కుటుంబానికి విద్యుత్ శాఖ 20 లక్షల రూపాయలు నష్టపరిహారం అందించాలని ఆల్ ఇండియా బంజార సేవ సంఘం నారాయణ పేట్ జిల్లా అధ్యక్షులు అనిల్ నాయక్, రాష్ట్ర నాయకులు సంతోష్ రాథోడ్ విద్యుత్ శాఖ అధికారులకు డిమాండ్ చేశారు.పూజ మృతికి పూర్తిగా విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే కారణమని అందుకు బాధ్యులైన సంబంధిత ఏఈ లైన్ మెన్ లను వెంటనే సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులకు కోరారు.

## బీచుపల్లి శ్రీ కోదండ రామస్వామి ప్రాంగణంలో వసంత పంచమి వేడుకలు



**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండలంలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో వెలసిన జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా బుధవారం ఉదయం సుప్రభాత సేవ అభిషేకములు విశేష అలంకరణ సామూహిక అక్షరాభ్యాసములు శ్రీ భువనచంద్ర దినకరాచార్యులు శ్రీ దత్తుస్వామి భానుమూర్తి నిర్వహించడం జరిగినది సంఘాలకు చెందిన అయ్యప్ప రెడ్డి కుటుంబ సభ్యులు అమ్మవారికి పట్టు వస్త్రములు మరియు అన్న ప్రసాద వితరణ నిర్వహించినట్లు ఆలయ మేనేజర్ సురేంద్ర రాజు తెలియజేశారు అక్షరాభ్యాస కార్యక్రమంలో 200 కు పైగా చిన్నారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొనట్లు తెలియజేశారు. మరియు సాయుధ చైతన్య పాఠశాలలో హిందీ పండితులుగా పనిచేస్తున్నటు వంటి లక్ష్మణ్ ఉపాధ్యాయుడు వసంత పంచమిని పురస్కరించుకొని చిన్నారులకు పలకలు పంపిణీ చేయడం జరిగింది.

***అక్షర ఉన్నత పాఠశాలలో ..***



**అయిజ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని అక్షర పాఠశాలలో బుధవారం రోజున వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు పాఠశాలల్లో అన్ని రకాల మతాలను ఆచారాలను పాటించడం అనేది విద్యార్థులకు అన్ని మతాలు సమానమే అని తెలిపే విధంగా సూచిస్తుందని ప్రధానోపాధ్యాయులు మహేందర్ అన్నారు. విద్యార్థులకు వసంత పంచమీ సందర్భంగా పరీక్ష ప్యాడ్స్ నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ ప్రతాప్ మాధవి పిఈటిలు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

***పోలైట్ మాడల్ స్కూల్ ఆధ్వర్యంలో..***



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో పోలైట్ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సరస్వతి దేవికి పూలమాలలు వేసి విద్యార్థుల చేత ఓంకార మంత్రం జపింపచేసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అదేవిధంగా పాఠశాల వైస్ ప్రిన్సిపల్ కథలయ్యా యాదవ్ మాట్లాడుతూ ఈరోజు యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడం జరిగింది నూతన విద్యార్థుల చేత అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ గౌడ్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

***తపోవన్ పాఠశాలలో..***



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** దేవరకద్ర మండల కేంద్రంలోని డోకూర్ సమీపంలో గల తపోవన్ హైస్కూల్లో వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సరస్వతి దేవికి పూలమాలలు వేసి విద్యార్థుల చేత ఓంకార మంత్రం జపింప జేసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వర్కుటీ నిరంజన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** మండలంలోని ఊరుకొండ పేట తో పాటు పలు గ్రామాల్లో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అధికారులు స్థానిక నాయకులతో కలిసి బుధవారం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు ఎంతో లబ్ది చేకూరుతుందని వారు పేర్కొన్నారు. గ్రామాల్లోని కార్యక్రమాల్లో గిర్దావారులు సతీష్ చంద్ర, రాఘవేంద్రరావు, స్థానిక నాయకులు వహీద్, మనోహర్ రెడ్డి, నర్సిరెడ్డి, చంద్రయ్య, మన్సూర్, రవీందర్ గౌడ్, మాసుం తదితరులు ఉన్నారు

## డిసి హెచ్ డైరెక్టర్ రవీందర్ నాయక్‌ను కలిసిన ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ శేఖర్ నాయక్



**పాలమూరు మేజర్‌న్యూస్:** ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ %డ% తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ రామావత్ శేఖర్ నాయక్ బుధవారం హైదరాబాదులోని డైరెక్టర్ పబ్లిక్ హెల్త్‌తెలంగాణ రాష్ట్ర అధికారి బిరవీందర్‌నాయక్ ని మర్యాదపూర్వ కంగా కలిశారు. ఉమ్మడి మహబూ బ్నగర్ జిల్లా వ్యాప్తంగా ప్రతి తాండ గ్రామ పంచా యతీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంజూరు చేయాలని, గిరిజన బిడ్డల యొక్క హెల్ప్ ప్రొఫైల్ని కఠినంగా అమలు పరచాలని, బీపీ, షుగర్, పై హెల్త్ క్యాంపు నిర్వహించి గిరిజన బిడ్డ ప్రాణాలు కాపాడాలని కోరారు హెచ్ఐవి ఎయిడ్స్ పైకూడా అవగాహన కార్యక్రమాలను అమలు చేయాలని తెలిపారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్ట్ అప్రజాసామికం : బిఎస్పీ



**ఉండవెల్లి మేజర్‌న్యూస్:** మంగళవారం రాత్రి జనవాడలో చర్చి పై, దళితులపై ఆరెస్సెస్(ఆర్ ఎస్ ఎస్ ) మూకలు జరిపిన దాడిలో ఇంతవరకు ఒక్క నిందితుడు కూడా అరెస్టు కాలేదు. భాదితులు ఇంకా హాస్పిటల్లోనే చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. గ్రామం లో భయాందోళనలు నెలకొని ఉన్నయి. ఇదేనా మీ గ్యారంటీల పాలన రేవంత్ రెడ్డి? శాంతి భద్రతలకు గ్యారంటీ ఎక్కడున్నదీ ఈ రాష్ట్రంలో? హాస్టల్లలో పిల్లల ప్రాణాలకు గ్యారంటీ లేదు? మైనారిటీల బతుకులకు గ్యారంటీ లేదు! రాజ్యాంగం కల్పించిన మతపరమైన హక్కులకు గ్యారంటీ లేదు!!! ఇందుకేనా తెలంగాణ ప్రజలు మిమ్ముల గద్దె నెక్కించింద? అరెస్ట్ ఎందుకు చేయలేదు అని అడిగినందుకు అర్ యస్ ప్రవీణ్ కుమార్ అక్రమ అరెస్టు కండిస్తున్నము అని బీఎస్పీ ఉండవెల్లి మండలం అధ్యక్షులు ప్రభుదాస్ అన్నారు. ప్రవీణ్ కుమార్ మీద ఈగ వాలిన రాష్ట్రం మొత్తం రాస్తారోకలు చేస్థం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తక్కశిల మహేష్, మెన్నిపాడు రామకృష్ణ, ప్రాగటూర్ నిరంజన్ నాయుడు, పాల్గొన్నారు.

## ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు చేపట్టిన యాదయ్య



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఎన్నికల కమిషన్ బదిలీలలో భాగంగా వనపర్తి జిల్లా ప్రజా పరిషత్ కు ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా పిడి, మహబూబ్ నగర్ డిఆర్డిఓ యాదయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగుల సంఘం జిల్లా సంఘం తరపున అధ్యక్షులు గట్టుమీది భాను ప్రసాద్, ఈడీ, ఎస్ సీ కార్పొరేషన్ సభ్యులు మల్లికార్జున్ సీఈవో ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భాను ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులు కష్టపడి పనిచేసి జిల్లాకు మంచిపేరు తేవాలని ఆయన కోరారు. ఉద్యోగులందరం జిల్లా అభివృద్ధి కోసం సీఈవోకు సహకరిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రవినారాయణ, లక్ష్మీకాంత్ రెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, సునీత, పరమేశ్వర్ రెడ్డి, రాఘవ, ఇబ్రహీం, శ్రీకాంత్, సుజాత, ఇలియాస్, అర్చన, శాహిని, మల్లేష్ పాల్గొన్నారు.

## యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు మాట్లాడుతూ మాతృభూమి కోసం సుమారు 4 సంవత్సరాల క్రితం ఫిబ్రవరి 14వ తేదీన పుల్వామా బాంబు దాడిలో సీఆర్పీఎఫ్ జవాన్లు వీరమరణం పొందాడు. వీరమరణం పొందిన సైనికులను స్మరించుకుంటూ యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో ప్రతేకంగా శివ స్వాములు పాల్గొన్నారు. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొబ్బూరు నవీన్, ఫౌండేషన్ చైర్మన్ సాయి తేజ మాట్లాడుతూ... ఆరోగ్యవంతమైన యువతీ యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొబ్బూరు నవీన్, ఫౌండేషన్ జిల్లా చైర్మన్ సాయి తేజ, ఫౌండేషన్ సభ్యులు నందిమల్ల శ్రీకాంత్, కురుమూర్తి, చందు, మల్లేష్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కామారం గ్రామానికి చెందిన పెళ్లి వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళశాల తరగతులు ప్రారంభించండి



**నారాయణపేట మేజర్ న్యూస్ :** జిల్లా మెడికల్ కళాశాల త్వరలో తరగతుల ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆసుపత్రి సూపరింటెండెంట్ కు ఆదేశించారు. బుధవారం నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి సందర్శించి మెడికల్ కళాశాల విద్యార్థుల కొరకు ప్రారంభించే తరగతుల గదులు ఇతర పై తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో మెడికల్ కళాశాల విద్యార్థులు తరగతులు ఈ అకాడమిక్ ఇయర్ లో ప్రారంభం కానున్నాయని అందుకు హాస్పిటల్లో అన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రంజిత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు లేక సంక్షేమ పథకాలకు దూరం



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** రేషన్ కార్డులు లేకపోవడం వల్ల ఎందరో నిరుపేదలు సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే స్పం దించి పెండింగ్లో ఉన్న రేషన్ కార్డులు, నూతన రేషన్ కార్డుల ఆన్లైన్ ప్రక్రియను చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుతున్నారు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆరు గ్యారెంటీలకు తప్పనిసరిగా రేషన్ కార్డు కావాలని నిబంధన ఉన్నందున, ఎందరో నిరుపేదలకు రేషన్ కార్డు లేని కారణంచేత సంక్షేమ పథకాలకు దూరమవు తున్నారని, కొత్తగా పెళ్లయిన యువతీ యువకులు తీవ్ర ఇబ్బందులు ఎదురు కుంటున్నారని, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులను వెంటనే వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పోషకాహారంపై అవగాహన



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం (యూనిట్-2) మూడవ రోజులో భాగంగా మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పోషకాహార లోపం వల్ల కలిగే సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీవో శ్రీరామ్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. విద్య, విద్యార్థులు పోషకాహార లోపం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను , వాటి నివారణ చర్యలను చిన్నపిల్లలకు , వారి తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ శ్రీరామ్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. విద్య , విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన అయిజ సబ్ ఇన్స్పెక్టర్



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా పట్టణ పరిధిలో భారత అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడు యాత్ర సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీ (తిక్క వీరేశ్వర స్వామి ప్రీమియర్ లీగ్) గత కొన్ని రోజులుగా ఐజ పట్టణంలో కాంగ్రెస్ నాయకుడు శిక్షావలి చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడుతూ వచ్చినది. బుధవారం చివరి రోజు మొదటి రెండవ విజేతలుగా నిలిచిన గెలిచిన ఇరుజట్లకు అయిజ సబ్ ఇన్స్పెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. పెద్దపల్లి అజయ్ మొదటి బహుమతి అజయ్ లెవెన్ రెండవ బహుమతి యూనిక్ స్పోర్ట్స్ ఐజ వారు బహుమతులు అందుకున్నరు. ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ మాకు మమ్మల్ని యువతను ప్రోత్సహించిన కాంగ్రెస్ పార్టీ వారికి ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు షేక్షావలి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాం యువత ఆటలలో ఉత్సాహంగా పాల్గొనాలని రాజీవ్ గాంధీ పేరు మీద క్రీడలు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో మేము బహుమతి గెలుచుకోవడం అనేది మాకు సంతోషాన్ని ఇచ్చిన విషయం అన్ని తెలిపారు. అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ యువతను ఆటలలో ప్రోత్సహిస్తూ వారికి మంచి భవిష్యత్తును చూపిస్తున్న నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ యువత చెడు మార్గంలో కాకుండా ఇలా ఆటలలో మీ సత్తా చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ తో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు

## నియామక ఉత్తర్వులు అందుకునేందుకు హైదరాబాద్‌కు వెళ్ళిన ట్రైనీ కానిస్టేబుళ్ళు

### - జెండా ఊపి బస్సులను ప్రారంబించిన కలెక్టర్



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా నుండి పోలీస్ కాన్స్టేబుల్ గా ఎంపికైన వారికీ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన రెండు బస్సులను జెండా ఊపి ప్రారంబించిన జిల్లా కలెక్టర్ బి ఏం సంతోష్ బుధవారం ఉదయం సమీకృత కార్యాలయ ఆవరణలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీసు కానిస్టేబుళ్ళు బయలుదేరే రెండు బస్సులను అదనపు కలెక్టర్అపుర్వ్ చౌహాన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా నుండి పోలీసు శాఖ పరిధిలో 188 మంది పురుషులు, 34 మంది మహిళలు మొత్తం 222మంది పోలీసు కానిస్టేబుల్‌గా ఎంపికైనారని, వీరందరికీ హైదరాబాదు లోని ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేస్తున్నారని తెలిపారు. జిల్లా నుండి మొత్తం ఐదు (5) ప్రత్యేక బస్సుల్లో పోలీసు కానిస్టేబుల్ అందరిని హైదరాబాద్‌కి తీసుకెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎ.ఆర్ డిఎస్పి నరేందర్ రావు, ఇడిఎస్పి కార్పోరేషన్ రమేష్ బాబు, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## మాడ లోన్ శాంక్షన్ డబ్బులు ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతి



**వెల్దండ.** గత సంవత్సరం గిరి జనుల పేరిట మాడా లోన్ శాంక్షన్ అయి నా నేటికీ లబ్ధిదారులకు ఆ డబ్బు అందలేదని వెంటనే చొరవ తీసుకొని శాంక్షన్ అయిన డబ్బు ఇప్పించాలని కోరుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి మండల గిరిజన సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే లబ్ధిదారులకు న్యాయం చేయాలని వినతిలో కోరారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, వెల్దండ మండల గిరిజన సంఘం అధ్యక్షులు పంతుల నాయక్ , సీనియర్ నాయకులు వెంకట్ నాయక్ , టక్య నాయక్ పాల్గొన్నారు

## ఎల్‌ఓసి లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్దకల్ మండలం కేంద్రానికి చెందిన యం.రమేష్ తండ్రి డబ్బున్న కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 1లక్ష50వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఎంపీటీసీ లక్ష్మన్న, మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు గద్వాల తిమ్మప్ప, ప్రభాకర్, పరశురాముడు తిమ్మరాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కమిషనర్‌గా మహేశ్వర్ రెడ్డి

**మహబూబ్నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ నగరపాలక సంస్థ కమిషనర్ గా డి. మహేశ్వర్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. మహేశ్వర్ రెడ్డి నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ గా విధులు నిర్వహించారు. మహేశ్వర్ రెడ్డి జిల్లా కలెక్టర్ గుగులోతు రవి నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.



## గ్రామ స్థాయిలో ఓటర్లు సైతం బిజెపికి మద్దతు తిస్తున్నారు

### - జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలు డీకే అరుణ - జిల్లా బిజెపి నూతన అధ్యక్షులుగా పి శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** బుధవారం బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి జాతీయ మహిళ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మరియు బిజెపి శ్రేణులు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. డీకే అరుణ మాట్లాడుతూ, గ్రామస్థాయిలో ప్రతి ఓటరును క్షేత్రస్థాయిలో గత తొమ్మిది సంవత్సరాలుగా బిజెపి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు తెలియజేయాల న్నారు. గ్రామ స్థాయిలో ఓటర్లు సైతం బిజెపి బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త గ్రామ ,మండల స్థాయిలో ఓటర్లను కలిసి కేంద్ర ప్రభుత్వము అందించిన పథకాలపై విస్తృత సమాచారము అందించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడిగా పి శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్రంలో పార్లమెంటు ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మిథున్ రెడ్డి ,పద్మజా రెడ్డి బిజెపి జిల్లా శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త మున్సిపల్ కమిషనర్ చార్జ్ తీసుకోవడంలో గందరగోళం..!

### - వనపర్తి మున్సిపాలిటీకి కమిషనర్‌గా రావడానికి వివిధ కారణాలు తలెత్తే పరిస్థితి నెలకొంది



**వనపర్తి విద్యా విభాగం, మేజర్ న్యూస్:** రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా అధికారులకు బదిలీల ప్రక్రియ చేపట్టింది. ఈ మేరకు వనపర్తి మున్సిపాలి కమిషనర్ గా భాస్కర్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే గురువారం వరకు ఆయన వనపర్తి మున్సిపల్ కమిషనర్ గా పదవీ బాధ్యతలు చెప్పటాల్సి ఉండగా, అనివార్య కారణాలవల్ల భాస్కర్ రెడ్డి క్యాన్సల్ చేసుకున్నట్లు సమాచారం. వనపర్తి కమిషనర్ గా మరో అధికారి సుదర్శన్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయన కూడా పదవి బాధ్యతలు చేపడతారా లేదా అన్నది ఆసక్తిగా నెలకొంది. వనపర్తి మున్సిపల్ కమిషనర్‌గా ఎవరు బాధ్యతలు చేపట్టిన పురప్రజలకు సేవలందించడంతో పాటుగా అక్రమాలపై, వివిధ విభాగాలలో జరుగుతున్న అవకతవకలపై నిఘా పెట్టి పారదర్శకంగా సేవలందిస్తారన్నదానిపై పుర ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## మన్నాపూర్ నుండి అల్లిపూర్ హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు వాగుని పరిశీలించిన పంచాయతీరాజ్ అధికారులు





**మద్దూరు మేజర్ న్యూస్ :** కొత్తపల్లి మండలంలోని మన్నాపూర్ గ్రామం వాగు నుంచి అల్లిపూర్ గ్రామం వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 8 కోట్ల పంచాయతీరాజ్ నిధు లతో మంజూరు చేసిన హై లెవెల్ బ్రిడ్జిని బుధవారం పంచాయ తీరాజ్ అధికారులు పరిశీలించారు, వర్షాకాలం మన్నాపూర్ నుంచి కుతవేటు దూరంలో ఉన్న అల్లిపూర్ గ్రామానికి వెళ్లాలి అంటే దుప్పడి గట్టు గ్రామం మీద నుంచి లేదా గోకుల్ నగర్ నుంచి వెళ్లాల్సి ఉండేది గౌరవ ముఖ్యమంత్రి గారు కొడంగల్ లో,2009 సంవత్సరంలో మొదటి సారి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు , ఎన్నికల ప్రచారంలో భాగంగా అల్లిపూర్ గ్రామ వాగులో నుంచి రాత్రి సమయంలో ద్విచక్ర వాహనంపై మన్నపూర్ గ్రామానికి వచ్చారు అప్పుడు రేవంత్ రెడ్డి గారు ఈ వాగుకు బ్రిడ్జి వేస్తే బావుండు కదా అని గుర్తు చేశారు, అప్పుడు ఆయన వెంట నాయకులు , కొత్తూరు తిరుపతిరెడ్డి నిడ్జింత విజయ్ కుమార్ రామకృష్ణారెడ్డి, రమేష్ రెడ్డి దామోదర్ రెడ్డి ఉన్నారు, అల్లిపూర్ మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హాయంలో కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డి గారి సమక్షంలో రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఎన్నో సార్లు గత ప్రభుత్వనికి నివేదికలు పంపించిన పట్టించుకోలేదని, అన్నారు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు బ్రిడ్జి మంజూరు చేయడం మా చుట్టుపక్కల గ్రామాలువారు చాలా సంతోషపడుతున్నారని హర్షం వ్యక్తం చేశారు, పంచాయతీ రాజ్ ఈఈ హిర్య నాయక్ నీ, వివరణ కోరగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు బ్రిడ్జ్ నిర్మాణం కొరకు టెండరు నోటీసులు పంపడం జరిగిందని ఈ నెల ఆఖరు లోపు టెండర్ పూర్తి అవుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఈ బాబురావు ఏఈ లు విలోక్, అంజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ,శ్రీను, తదితరుల పాల్గొన్నారు

## ఫిబ్రవరి 24 నుండి టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు - డిఇఓ గోవిందరాజులు

**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ (టి.సి.సి.) పరీక్షలు ఫిబ్రవరి 24వ తేదీ నుండి ఫిబ్రవరి 27వ తేదీ వరకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు డీఈవో గోవిందరాజులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టైలరింగ్ మరియు యంబ్రాయిడరింగ్ లోయర్ పరీక్ష తేది. 25.02.2024 రోజున ఉ.10గం. నుండి మ.1గం. వరకు మరియు మ.2గం. నుండ్ సా.5 వరకు మాత్రమే నిర్వహించబడును. టైలరింగ్, యంబ్రాయిడరింగ్ హైయర్ పరీక్ష తేది.26.02.2024నుండి 27.02.2024 వరకు ఉ.10 గం. నుండి, మ.1గం. వరకు మరియు మ.2.00 గం. నుండి సా.5గం. వరకు నిర్వహించబడును. తేది.27.02.2024 రోజున నిర్వహించే పరీక్ష ఉ.10గం. నుండి మ.1గం. వరకు మాత్రమే నిర్వహించబడునని డ్రాయింగ్ లోయర్ పరీక్ష తేది. 24.02.2024 నుండి 27.02.2024 వరకు ఉ. 10 గం. నుండి మ.12.30 నిమిషాల వరకు, మ.2 గం. నుండి సా.4.30 నిమిషాల వరకు మాత్రమే నిర్వహించబడును. అదేవిధంగా డ్రాయింగ్ హైయర్ పరీక్ష ఫిబ్రవరి 24 తేదీ నుండి ఫిబ్రవరి 27 తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి నుండి మ.12.30 నిమిషాల వరకు మరియు మ. 2 గం. నుండి సా.4.30 నిమిషాల వరకు నిర్వహించబడునని, టెక్నికల్ కోర్స్ పరీక్షలురాస్తేఅభ్యర్థుల హాల్‌టికెట్ కోసం www.bse.telangana.gov.in అను వెబ్సైట్ ద్వారా హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలని, టైలరింగ్ ఎంబ్రాయిడరీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా టైలరింగ్ మిషన్లను తమ వెంట తెచ్చుకోవాలని ఆయన ఒక ప్రకటన ద్వారా సూచించారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్

గద్వాల జిల్లా : కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మానవపాడు, మల్దకల్, ఇటిక్యాల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757